
అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, భరత్‌కుమార్ తదితరులు

బీసీబిల్లుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

బర్కత్‌పుర, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం ఎంపీ టికెట్లు ఇవ్వకపోతే ఆ పార్టీలను ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆదివారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ సంయురాకతధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. 16 డిమాండ్లను ప్రధాన రాజకీయ పార్టీల ముందుంచుతున్నామన్నారు. ఏ పార్టీ స్పందిస్తే ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామన్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 56 శాతానికి పెంచాలని, రాజ్యాంగ భద్రత కల్పించాలని, జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని, క్రీమీలేయర్‌ను రద్దు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీలకు సామాజిక భద్రత రక్షణ చట్టం తీసుకురావాలని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 2 లక్షల కోట్లను కేటాయించాలని, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, జి.అనంతయ్య, పృథ్వీగౌడ్, రాందేవ్ మోదీ, నిఖిల్, వాణిరెడ్డి, ఉదయ్‌నేత, సతీష్, చంద్రశేఖర్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద షియా ముస్లింల మాతం

చార్మినార్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): హజ్రత్ అలీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం షియా ముస్లింలు చార్మినార్ వద్ద మాతం నిర్వహించారు. ఇందులో వందలాదిమంది పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా షియా ఉలెమాలు మాట్లా డుతూ, ఇస్లాం రక్షణ కోసం సాగిన పోరాటంలో హజ్రత్ అలీ సైన్యాధిపతిగా విజయం సాధించారని, ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం చార్మినార్ నుంచి కాలికబర్ వరకు హజ్రత్ అలీ పంజా ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. ఊరేగింపు గుల్జార్ హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా, దారుషిఫా గుండా సాగి కాలికబర్‌లోని ఇమామియా మసీదు వద్ద ముగుస్తుందని, అక్కడ సందేశం వినిపిస్తామని చెప్పారు. ఊరేగింపులో షియా ఉలెమాలు అలీ హైదర్ పరిష ఖిబ్లా, సయ్యద్ హైదర్ జైదీ, సయ్యద్ నజబ్ అలీ షపత్, అబ్బాస్ నవాబ్, ఇనాయత్ అలీ బాకీ, మీర్ హైదర్ అలీ, హసన్ జైది, నిసార్ హుసేన్ హైదర్ అలీమీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ ఫైనల్లో తెలంగాణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికల జట్టు ఫైనల్ చేరింది. ఔరంగాబాద్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ఆదివారం ముగిసిన సెమీస్ పోరులో తెలంగాణ టీమ్ 8-2 స్కోరుతో ఆతిథ్య మహారాష్ట్ర జట్టును చిత్తు చేసింది. సోమవారం జరగనున్న ఫైనల్లో పంజాబ్‌తో తెలంగాణ అమీతుమీ తేల్చుకోనుంది.

జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ప్రణయ్

ఉప్పల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలలో ఉప్పల్‌కు చెందిన ప్రణమ్‌రాజ్ విజేతగా నిలిచారు. నోయిడాలో రెండు రోజులుపాటు జరిగిన ఈ పోటీలలో అండర్-19 విభాగంలో 60కిలోల కేటాగిరీ వేట్‌లిఫ్టింగ్‌లో 160కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 67.5కిలోలు, స్క్వాట్‌లో 95కిలోలు మొత్తంగా 322.5కిలోల బరువు ఎత్తి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నట్లు డబ్ల్యూపీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంటూరి రేఖ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో రెండు ద్విచక్రవాహనాల చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ఘటనల్లో రెండు ద్విచక్రవాహనాలు చోరీకి గురయ్యాయి. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రహ్మత్‌నగర్‌లో నివాసం ఉండే ఉద్దయ్య పాలప్యాకెట్లు వేస్తుంటాడు. గత నెల 30న యధావిధిగా తన బైక్‌పై పాలప్యాకెట్లను తీసుకెళ్లి వెంగళరావునగర్ సాయి రెసిడెన్సియల్ అపార్ట్‌మెంట్ వద్ద బండిని పార్కు చేశాడు. అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి పాలప్యాకెట్‌లు వేసి వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. అదే విధంగా మధురానగర్‌లో నివాసం ఉండే ఎం.దుర్గాప్రసాద్ గత నెల 29వతేదీ రాత్రి ఇంటి ముందు తన ద్విచక్రవాహనం పార్కు చేశాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా బైక్ కనిపించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

పర్సు కొట్టేసి డెబిట్ కార్డుతో నగదు డ్రా

యుసుఫ్‌గూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి పర్సు కొట్టేసి అందులోని కార్డులతో నగదు డ్రా చేశాడు ఓ దొంగ. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డికి చెందిన లక్ష్మీకాంతరావు జవహర్‌నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 28వ తేదీ రాత్రి అతని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు డెబిట్‌కార్డు నుంచి రూ.10వేలు డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో తన పర్సు చెక్‌చేసుకోగా జేబులో లేదు. అంతకు ముందు రాయదుర్గ్ నుంచి యూసుఫ్‌గూడకు బస్సులో వచ్చాడు. బస్సులో పర్సు కొట్టేసి డ్రా చేసి ఉంటారని అనుమానంతో బ్యాంకులను సంప్రదించాడు. చివరకు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కుటుంబం వేధిస్తోందని ఫిర్యాదు

యుసుఫ్‌గూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తన డబ్బు, నగదు తీసుకోవటమే కాకుండా భార్యను కూడా మభ్యపెట్టి అత్తింటి కుటుంబం అనేక రకాలుగా తనను వేధిస్తున్నారని ఓ బాధితుడు మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫతేదర్వాజ్‌కు చెందిన ఖదీర్ మహ్మద్ వ్యాపారి. ఇతనికి మధురానగర్‌కు చెందిన ఫయిజున్నీసాబేగంతో 2019లో వివాహం జరిగింది వీరికి నాలుగేళ్ల బాలిక ఉంది. భార్య తనకు తెలియకుండా రూ.3లక్షల నగదు, 42తులాల బంగారు ఆభరణాలు ఆమె తండ్రికి ఇచ్చింది. ఎన్నిసార్లు అడిగినా అతను డబ్బు, బంగారం తిరిగి ఇవ్వలేదు. అంతేకాకుండా తన భార్యను తప్పుదారిపట్టిస్తూ కుటుంబంలో కలతలు లేవనెత్తుతున్నారు. తనపై కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాకు విడాకులు ఇప్పించి ఆమెకు అమెరికాలో ఉన్న వ్యక్తితో వివాహం చేస్తామని చెపుతున్నారు. ఈ విషయం డీసీపీ దృష్టికి కూడా తీసుకువెళ్లాను. నాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్వీట్ షాపు నాదంటూ మహిళపై దాడి

యుసుఫ్‌గూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): స్వీట్‌షాప్ తనదంటూ ఓ వ్యక్తి మహిళపై దాడి చేశాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మోతీనగర్‌కు చెందిన భానుమతి ఘోష్‌కు యూసుఫ్‌గూడలో షాపు ఉంది. మార్చి 6వ తేదీన ఆమె తన షాపు తెరిచింది. 10.30గంటల సమయంలో దినేష్ కర్వా అనే వ్యక్తి తన అనుచరులతో వచ్చి ఆ షాపు తనదంటూ హల్‌చల్ సృష్టించాడు. మహిళలను నెట్టేసి షట్టర్‌కు తాళం వేశాడు. మరోసారి షాపు వద్దకు వస్తే తనను, తన కుమార్తెను చంపేస్తానని బెదిరించాడు. ఈ సంఘటనలో వారికి గాయాలయ్యాయి. అనంతరం మళ్లీ గత నెల 28న మరోసారి షాపు తెరిచింది. మళ్లీ దినేష్ కర్వా తన అనుచరులతో వచ్చి బెదిరించాడు. తనకు దినేష్ కర్వా వల్ల ప్రాణహాని ఉందని మధురానగర్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీరు బాటిల్‌తో దాడి.. ఒకరి మృతి

బంజారాహిల్స్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో స్నేహితుల మధ్య గొడవ జరిగింది. బీరుబాటిల్‌తో దాడి చేయడంతో ఒకరు మృతి చెందారు. పంజాగుట్ట వెంకటరమణ కాలనీకి చెందిన జె.మునిరాజు(28) సినిమా షూటింగ్ సెట్‌లు వేసే కార్మికుడు. 2012లో ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. మూడు సంవత్సరాలుగా కుటుంబం నుంచి దూరంగా ఉంటూ మద్యం తాగి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 5లోని మెట్రో స్టేషన్ వద్ద ఫుట్‌పాత్‌పై పడుకుంటాడు. గత నెల 30న రాత్రి ఓ స్నేహితుడితో కలిసి మద్యం తాగాడు. అనంతరం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో అతని స్నేహితుడు బీరు బాటిల్‌తో మునిరాజుపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ మునిరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం మునిరాజును చూసి స్థానికులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. హత్య కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్ల హామీ ఎన్నికల వరకేనా?

- ప్రభుత్వాలు, నేతలు మారినా కలగానే సొంతింటి నిర్మాణం
- 15 సంవత్సరాలుగా గుడిసెల్లోనే గిరిజనుల నివాసం
- మారని గురుబ్రహ్మనగర్ గిరిజనుల బతుకులు

నాలుగు దఫాలుగా జరిగిన ఎన్నికలు చూశారు. పక్కాగృహాలు నిర్మించి ఇస్తామనగానే నమ్మి మరీ ఓట్లేశారు.....నేతలు మారారు కానీ పేదల సొంతింటి కల మాత్రం నెరవేరలేదు. ఇప్పటికే గుడిసెల్లోనే కాలం వెల్లదీస్తున్నారు. సమస్య పరిష్కరిస్తామని నాయకులు చెప్పడమే కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో గిరిజనులు గూడు లేక అనేక అవస్థలు పడుతున్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ నందగిరి హిల్స్ సమీపంలోని గురుబ్రహ్మనగర్ గిరిజనులకు ఇళ్ల హామీల అమలు తీరుపై, ప్రస్తుత పరిస్థితులపై ప్రత్యేక కథనం...


గురుబ్రహ్మనగర్ బస్తీలోని గుడిసెలు

బంజారాహిల్స్,మార్చి 31 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ డివిజన్ నందగిరిహిల్స్ సమీపంలోని గురుబ్రహ్మనగర్‌లో గుడెసెలు వేసుకుని దాదాపు 220 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. ఓటర్లు 2000 మంది వరకు ఉన్నారు. బస్తీ మొత్తం జనాభా 3000 వరకు ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి పక్కా గృహాలు నిర్మిస్తి ఇస్తామంటూ హామీ ఇచ్చింది. ఈ మేరకు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది.

నెల రోజులకే ఆగిపోయిన నిర్మాణాలు

గురుబ్రహ్మనగర్‌లో పక్కా గృహాల నిర్మాణం ప్రారంభించారు. నెలరోజుల పాటు పనులు నిర్వహించాక కోర్టు కేసులు ఉన్నాయంటూ అధికారులు ఆపేశారు. స్థలం తమదేనంటూ కొంతమంది కోర్టుకెళ్లారు. కానీ అది చెల్లలేదు. అయినా అప్పటి పాలకులు మాత్రం నిర్మాణాలు కొనసాగించవద్దని నిర్ణయించుకున్నారు. దీంతో పనుల్లో జాప్యం జరుగుతూనే ఉంది. గత ప్రభుత్వం బస్తీలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించింది. దీంతో గురుబ్రహ్మనగర్‌కు కూడా డబుల్ బెడ్‌రూంలు వర్తించేలా చూడాలని గిరిజనులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ మేరకు హౌసింగ్ కార్పొరేషన్ కూడా పర్యటించింది. కానీ ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. పని మొదలు కావడమే ఆలస్యం అని చెబుతూ అధికారులు, పాలకులు కాలంవెల్లదీశారు.

పక్కా గృహాలు నిర్మించాలి



ప్రభుత్వం మా ఇబ్బందులు తెలుసుకొని పక్కా గృహాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. బస్తీలో పరిస్థితులను గతంలో మంత్రి కేటీఆర్‌కు వివరించాం. స్థానిక శాసన సభ్యుడికి వినతి పత్రం అందజేశాం. పాలకులు సానుకూలంగా స్పందించారు. కానీ వారు ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేరలేదు. ఎప్పుడు ఎవరు వచ్చి బస్తీని కబ్జా చేస్తారోనని అభద్రతాభావంతో బతుకుతున్నాం.

\- గోపాల్‌నాయక్, బస్తీ అధ్యక్షుడు

గిరిజనులకు సొంతింటి వసతి ఉండొద్దా



గిరిజనులంటే పాలకులకు చులకనగా మారింది. ధనవంతులు ఉండే కాలనీ పక్కనే మేము ఉండకూడదని ఆటంకాలు సృష్టిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం. గిరిజనులుగా దేవుడు పుట్టిస్తే మేమేం చేస్తాం. 20 సంవత్సరాలుగా బస్తీని నమ్ముకొని ఉంటున్నాం. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జీవో 58 కింద క్రమబద్ధీకరణ చేసినా బాగుండేది.

\- శివాబాయి, బస్తీవాసి

సదుపాయాలు లేకున్నా అలాగే..



బస్తీలో పిల్లర్లు తీసిన ప్రాంతంలో చాలీచాలనీ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నాం. కనీసం నడిచేందుకు కూడా దారిలేదు. మంచినీరు సరిపోవడంలేదు. ఇంకా ఎన్ని రోజులు ఇలాగే బతకాలో తెలియడం లేదు. పక్కా గృహాల పేరుతో ఉన్న ఇళ్లను కూల్చివేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదిసంవత్సరాలు ఉన్నా పట్టించుకోలేదు. కొత్త ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. తెలంగాణ వచ్చింది. ఇప్పటికైన మా బతుకులు మారితే బాగుంటుంది.

\- భారతి, స్థానికురాలు



స్ట్రీట్ కాజ్ వారి రన్ ఫర్ ఎ కాజ్‌లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రముఖ నిర్మాత దిల్‌రాజు

ఉత్సాహంగా స్ట్రీట్ కాజ్ రన్ ఫర్ ఎ కాజ్

ఖైరతాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులుగా చదువుతూనే సమాజ బాగుకోసం పరితపిస్తున్న స్ట్రీట్ కాజ్ సేవా కార్యక్రమాలకు 10 సంవత్సరాలు గడచిన సందర్భంగా ఆదివారం పదో ఫ్లాగ్‌షిప్ ఈవెంట్‌ను జరుపుకుంది. అందులో భాగంగా రన్ ఫర్ ఎ కాజ్ పేరిట జరిగిన 5కే మారథాన్ యువతతో ఉత్సాహంగా సాగింది. రోహిత్ స్వైన్ కామెడీ ప్రదర్శన, దీపక్ మౌర్య జుంబా విశేషంగా ఆకట్టుకున్నాయి. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పేదవిద్యార్థుల చదువు కోసం, ప్రభుత్వ పాఠశాలల బాగు కోసం తాము సైతం అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రముఖ సినీనిర్మాత దిల్‌రాజు, సినీనటుడు నవదీప్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విజేతలకు బహుమతులను అందజేశారు.


కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న చేతన ఫౌండేషన్ సభ్యులు

పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు.. మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

సనత్‌నగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతలో భాగంగా పేద విద్యార్థినులకు, మహిళలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి సేవా సంస్థపై ఉందని చేతన ఫౌండేషన్ సభ్యులు అన్నారు. శ్రీ ఇన్ఫో సిస్టం సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో (సీఎస్ఆర్ ఫండ్) చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25మంది పేదవిద్యార్థులకు లాప్‌టాప్‌లు, మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. జెక్‌కాలనీలోని ఎస్‌వీఎస్ఎస్ నివాసంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు ప్రసాద్, రాజశేఖర్ చందు, డాక్టర్ రాఘవయ్య, సంపత్, రమాదేవి, శేషగిరి రావు, సురేష్, మాధవి, నవీన్, రమణి, రషీద్ పాల్గొన్నారు.


ఉత్పత్తులను పరిశీలిస్తున్న శైలజా రామయ్యర్

నాణ్యమైన పట్టు వస్త్రాలకు ఆదరణ

బంజారాహిల్స్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన పట్టు వస్త్రాలకు తగిన ఆదరణ ఉంటుందని తెలంగాణ హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఆదివారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్‌ను ఆమె సింగర్ ఉషతో కలిసి ప్రారంభించారు. చేనేత కళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను ధరించి వారికి తోడ్పాటు అందించాలని కోరారు. సింగర్ ఉష తన గానంతో ఓ మధురమైన పాటను పాడారు. సిల్క్‌మార్క్‌లో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తూ చేనేతకారులను ప్రోత్సహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాసరావు కృషిని శైలజా రామయ్యర్ అభినందించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాళ్లలో ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ తెలిపారు. పోచంపల్లి, చెందేరి, ఇక్కత్, నానాయత్రేట్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైనచీరలను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, శ్రీదేవినిరుప్, డాక్టర్ సుధావాణి, వాణిమోచెర్ల పాల్గొన్నారు. ఏప్రిల్ 7 వరకూ ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్‌కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్ సిటీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర కార్యాలయాన్ని ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లో తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘుతో కలిసి కోదండరాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ఎలాంటి సవాళ్లు ఎదురైన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి గాంబో నాగరాజు అని, భయపడకుండా కార్మికుల పక్షాన పోరాడినందకే ఈరోజు కార్యాలయం తిరిగి తెరుచుకుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాంబో నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగం సంతోష్‌రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మురళీ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రమేష్, వెంకటేష్, సత్యం, బాలసిద్ధులు, దుర్గా ప్రసాద్, లక్ష్మణ్, బాలకృష్ణ, మనోజ్ పాల్గొన్నారు.


విద్యుత్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ కోదండరాం, జేఏసీ చైర్మన్ రఘు

భ్యాగరీలకు అండగా ఉంటాం

యూసుఫ్‌గూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఎస్పీఆర్‌హిల్స్ తరలించబడిన ఉమ్మడి బస్తీల శ్మశానవాటికలో పనిచేస్తున్న భ్యాగరీలను బెదిరించటం, బయపెట్టటం చేస్తే ఊరుకోబోమని, వారికి 24బస్తీల వారు మద్దతుగా ఉన్నామని ఉమ్మడి బస్తీల నేతలు అన్నారు. ఆదివారం ఎస్పీఆర్‌హిల్స్ రెండు బొమ్మల సెంటర్‌లో సమావేశమైన 24ఉమ్మడి బస్తీల నాయకులకు భ్యాగరీలు వారి సమస్యలను వివరించారు. శ్మశానవాటికలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని భ్యాగరి లింగయ్య అతని కుమారులు చందు, రాజులు స్థానిక బస్తీనాయకులకు సమస్యను వివరించారు. కొందరు నాయకులు తమను బెదిరిస్తున్నారని, శ్మశాన నియామకాలకు విరుద్ధంగా వారు వసూలు చేస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ.అడివయ్య, సంజీవరావు, పి.సాయిలు, గ్యార నాగరాజు, సి.కేశవులు, ఎం.తిరుపతి, వీరవసంతరాయులు, శాంతి కుమార్, రాములు, హనుమంతు, రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్ష పరిశోధనలో అద్భుత ప్రగతి

చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త అచ్యుత కమలాకర్

హైదరాబాద్ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ అద్భుత ప్రగతి సాధించిందని చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ సంచాలకులు జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో స్వదేశీ పరిజ్ఞానం వినియోగించుకొని విజయవంతమైన ప్రయోగాలెన్నో ఉన్నాయన్నారు. ముఖ్యంగా 1962 నుంచి రాకెట్ ప్రయోగాల్లోనూ, 1980 నుంచి శాటిలైట్ లాంచింగ్‌తో దేశం ఆధునిక విశ్వ విజ్ఞాన శాస్త్ర రంగంలోనూ దూసుకుపోతున్నట్లు వివరించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆన్‌లైన్ వేదికగా 'మన ప్రాచీన భారతీయ సాహిత్యం - ఆధునిక విశ్వ విజ్ఞాన శాస్త్ర వికాసానికి మూలం' అంశంపై సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నేవిగేషన్, ఎర్త్ అబ్జర్వేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, టెలీ కమ్యూనికేషన్, స్పేస్ సైన్సెస్, ప్లానెటరీ ఎక్స్‌ప్లోరేషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లైట్, స్పేస్ సైన్సెస్ తదితర విభాగాల్లోనూ విప్లవాత్మక మార్పులకు, అద్వితీయమైన ప్రయోగాలకు నాంది పలికామని వివరించారు. స్పేస్‌లో వ్యర్థాలు పెరిగాయని, 30 మీటర్ల గ్రహ శకలం ఒకటి పడినా ఒక నగరం ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. అలాంటి ప్రమాదాలకు తావు లేకుండా మన అంతరిక్ష పరిశోధనా సంస్థ ముందస్తు నివారణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాహకుడు తోటకూర ప్రసాద్, రచయితలు నాగసూరి వేణుగోపాల్, ప్రతాప్ కౌటిల్య, తదితరులు పాల్గొన్నారు.

2.2 కేజీల హాష్ ఆయిల్ పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్ట్.. ఒకరు పరార్
- మూడు సెల్‌ఫోన్‌లు, పల్సర్‌బైక్ స్వాధీనం

పేట్‌బషీరాబాద్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ వద్ద రూ.11 లక్షల విలువ చేసే 2.2 కేజీల హాష్ ఆయిల్‌ను బాలానగర్ ఎస్‌ఓటీ, మేడ్చల్ పోలీసులు కలిసి ఆదివారం పట్టుకున్నారని బాలానగర్ జోన్ డీసీపీ, మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేశామని, ఒకరు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి వద్ద నుంచి పల్సర్‌బైక్, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఎస్‌ఓటీ, మేడ్చల్ పోలీసులతో కలిసి డీసీపీ శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా, గోలుగుంట గ్రామానికి చెందిన గొల్లు కుమారస్వామి(21) నగరానికి వలసొచ్చి శివారులోని గండిమైసమ్మలోగల ఓ కంపెనీలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో హాష్ ఆయిల్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్న కుమారస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తునికి చెందిన గంజాయి, హాష్ ఆయిల్ సరఫరాదారుడు నాగేశ్వరరావును సంప్రదించాడు. కుమారస్వామి తన స్వగ్రామానికి చెందిన, స్నేహితుడైన అజయ్‌కుమార్(24) హాష్ ఆయిల్‌ను హైదరాబాద్‌కు డెలివరీ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు.

అజయ్‌కుమార్ తన స్నేహితుడైన లోకవరపు స్వామిగణేష్(26)తో కలిసి పల్సర్ బైక్‌పై తుని ప్రాంతానికి వెళ్లి నాగేశ్వర్‌రావు వద్ద హాష్ ఆయిల్ తీసుకుని శనివారం రాత్రి హైదరాబాద్‌కు బయల్దేరాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్‌ఓటీ, మేడ్చల్ పోలీసులు కలిసి గండిమైసమ్మ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో వీరి వాహనంలో 2.2 కేజీల హాష్ ఆయిల్ పట్టుబడింది. పోలీసుల విచారణలో కుమారస్వామి చెప్పడంతోనే తాము ఈ ఆయిల్ తీసుకొస్తున్నామని చెప్పారు. దీంతో పోలీసులు స్వామికుమార్, అజయ్‌కుమార్, స్వామిగణేష్‌లను అరెస్ట్ చేశారు. తునికి చెందిన నాగేశ్వరరావు పరారీ ఉన్నాడని డీసీపీ తెలిపారు. అజయ్‌కుమార్ గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుడని తెలిపారు. ఈ కేసును ఛేదించిన బాలానగర్ ఎస్‌ఓటీ, మేడ్చల్ పోలీసులను మేడ్చల్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు అభినందించారు.

హాస్టల్ ఫీజు డబుల్

(3వ పేజీ తరువాయి)

రూ.1.6లక్షలకు పెరిగింది. మెయిన్స్‌కు గతంలో రూ.35వేల నుంచి రూ.40 వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.50వేల నుంచి రూ.60 వేలు వరకు వసూలు చేస్తున్నారు. అలాగే గ్రూప్-2 రెండు నెలల శిక్షణకు గతంలో రూ.30వేలు ఉండగా ఇప్పుడు రూ.35వేలు తీసుకుంటున్నారు. గతంలో టెట్‌శిక్షణకు రూ.8 వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.10వేలు తీసుకుంటున్నారు. టీఆర్‌టీ కోచింగ్ ఫీజు గతంలో రూ.12వేల నుంచి రూ.16వేల వరకు ఉండగా ప్రస్తుతం రూ.15వేల నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. గత ఫీజులన్నీ మెటీరియల్‌తో కలిపి నిర్ణయించినవి కాగా, ప్రస్తుతం కొందరు స్టడీ మెటీరియల్‌తో కలిపి వసూలు చేస్తుండగా, మరికొన్ని సెంటర్ల నిర్వాహకులు మెటీరియల్‌కు వేరుగా వసూలు చేస్తున్నారు.

ఏసీ గదులకు రూ.15 వేలు

అదే సమయంలో హాస్టళ్లలో నెలవారీ చార్జీలను అమాంతం రెట్టింపు చేశారు. దిల్‌సుఖ్‌నగర్, చిక్కడపల్లిలోని సాధారణ హాస్టళ్లలో గతంలో వసతితోపాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రివేళ భోజనానికి రూ.3,500 నుంచి రూ. 4,000 తీసుకున్నారు. ప్రస్తుతం ఆ ధర రూ.6వేల నుంచి రూ.8వేలకు చేరింది. పైగా ఒక్కోగదిని నలుగురి నుంచి ఐదుగురికి కేటాయిస్తున్నారు. అటాచ్డ్ బాత్‌రూమ్‌లుండీ ఇద్దరు లేదా ముగ్గురు ఉండే గదులకు ఒక్కొక్కరికి రూ.10వేలు లేదా ఆపైన.. ఏసీ గదులకైతే రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారు.

నాసిరకం భోజనంతో ఇబ్బందులు

అశోక్‌నగర్, చిక్కడపల్లి, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్‌లోని హాస్టళ్లలో కొంతమంది నిర్వాహకులు దొడ్డుబియ్యం, నాసిరకం కూరగాయలతో భోజనం అందిస్తున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. రోజువారీగా గదులను శుభ్రం చేయించడం లేదని, నిర్వహణ అస్సలు బాగా లేదని మండిపడుతున్నారు. దీని వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఉంటే ఉండండి, లేకుంటే వెళ్లిపోండని కటువుగా చెబుతున్నారని అంటున్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలని, అప్పుడే హాస్టళ్ల పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు.

సౌకర్యాలు సరిగా లేవు

నేను దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో టీఆర్‌టీకోచింగ్ తీసుకుంటున్నాను. రెండు వారాల క్రితం ఇక్కడికి వచ్చి హాస్టల్‌లో ఉంటున్నాను. నెలవారీ హాస్టల్‌ఫీజు రూ.6 వేలు. ఫీజుకు తగినట్లుగా హాస్టల్‌లో సౌకర్యాలు సరిగాలేవు. గతేడాది జూన్‌లో గ్రూప్-2 కోసం వచ్చి ఇక్కడే హాస్టల్‌లో ఉంటున్నా. అప్పుడు హాస్టల్‌ఫీజు రూ.4వేలు ఉండేది. ఆరు నెలల్లో రూ.2వేలు అదనంగా పెంచారు. కోచింగ్ తప్పనిసరికావడంతో వసతులు సరిగా లేకున్నా నిర్వాహకులు అడిగినంత చెల్లించాల్సి వస్తున్నది.

\- అనిల్, జగిత్యాల

ఫీజులను నియంత్రించాలి

నగరంలోని ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులు దోచుకుంటున్నారు. పోటీపరీక్షలను అడ్డు పెట్టుకుని అభ్యర్థుల నుంచి కొంతమంది ఇష్టారాజ్యంగా వసూలుచేస్తున్నారు. డబ్బులు ఎక్కువ తీసుకుంటున్నా వసతులపై, భోజనం నాణ్యతపై దృష్టి పెట్టడంలేదు. జీహెచ్‌ఎంసీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలి. ఫీజులను నియంత్రించేందుకు చర్యలుతీసుకోవాలి.

\- శ్యామ్, పీడీఎస్‌యూ గ్రేటర్ అధ్యక్షుడు

గ్రేటర్‌గా మారని సిటీ రేషన్

(3వ పేజీ తరువాయి)

కూడా ముందుకు జరగలేదు. నిజానికి రాష్ట్రం ఏర్పడకముందే శివారు రేషన్‌వ్యవస్థ గ్రేటర్‌లో కలవాలి. కానీ అధికారుల నిర్లక్ష్య ధోరణి, శివారు డీలర్ల అడ్డంకులతో గ్రేటర్ సీఆర్‌ఓ ప్రతిపాదనలు ఫైళ్లకే పరిమితమయ్యాయి.

ఇబ్బందులను తప్పించుకోవడానికి

సీఆర్‌ఓ పరిధిని గ్రేటర్ వరకు విస్తరింపజేస్తే శివార్లలోని మూడు సర్కిళ్లు కలుస్తాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని సగం దుకాణాలు, ఆహార భద్రత కార్డులు సీఆర్‌ఓ పరిధిలోకి వచ్చి చేరుతాయి. దీంతో ఆయా జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థకు కొంత మేరకు నష్టం వాటిల్లే ప్రమాదముంది. అందుకే ఈ విలీనానికి కొంతమంది అధికారులే ఆసక్తి చూపడం లేదని సమాచారం.

డీలర్లలో ఆందోళన

జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థ జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేస్తుంది. జిల్లా పరిధి అధికారుల పనితీరుకు అలవాటు పడిన కొందరు రేషన్ డీలర్లు, మిల్లర్లు 'గ్రేటర్ సీఆర్‌ఓ' ప్రతిపాదనలపై ఆసక్తి చూపడం లేదు. వారు ప్రస్తుతమున్న జిల్లాల అధికారుల పరిధిలోనే పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారు. గ్రేటర్ సీఆర్‌ఓలో శివారు సర్కిళ్లు కలిస్తే సీఆర్‌ఓ, డీఎస్‌ఓల పర్యవేక్షణ నిత్యం ఉంటుందని డీలర్లు భావిస్తున్నారు. కొత్తగా సీఆర్‌ఓ వ్యవస్థలో చేరితే నిరంతరం ఏదో ఒక ఇబ్బంది వస్తుందని, తనిఖీలు ఉంటాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో వారు పెద్దగా ఈ అంశంపై శ్రద్ధ చూపడం లేదు.

100 ఎంపీ స్థానాల్లో పోటీ : ఐపీసీపీ

ఎర్రగడ్డ, మార్చి 31ఒ (ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ(ఐపీసీపీ) రాష్ట్రంలో మొత్తం 17 స్థానాలకు, దేశవ్యాప్తంగా 100 స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ.శ్రీధర్ తెలిపారు. ఆదివారం ఎర్రగడ్డలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధస్థానాల్లో పోటీ చేయడానికి దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో కూడా అభ్యర్థులను ఖరారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్ష పరిశోధనలో అద్భుత ప్రగతి

● చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త జ్యోశ్యుల అచ్యుత కమలాకర్

హైదరాబాద్ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ అద్భుత ప్రగతి సాధించిందని చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ సంచాలకులు జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో స్వదేశీ పరిజ్ఞానం వినియోగించుకొని విజయవంతమైన ప్రయోగాలెన్నో ఉన్నాయన్నారు. ముఖ్యంగా 1962 నుంచి రాకెట్ ప్రయోగాల్లోనూ, 1980 నుంచి శాటిలైట్ లాంచింగ్‌తో దేశం ఆధునిక విశ్వవిజ్ఞాన శాస్త్ర రంగంలోనూ దూసుకుపోతున్నట్లు వివరించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆన్‌లైన్ వేదికగా 'మన ప్రాచీన భారతీయ సాహిత్యం - ఆధునిక విశ్వ విజ్ఞాన శాస్త్ర వికాసానికి మూలం' అంశంపై సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నేవిగేషన్, ఎర్త్ అబ్జర్వేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, టెలీ కమ్యూనికేషన్, స్పేస్ సైన్సెస్, ప్లానెటరీ ఎక్స్‌ప్లోరేషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లైట్, స్పేస్ సైన్సెస్ తదితర విభాగాల్లోనూ విప్లవాత్మక మార్పులకు, అద్వితీయమైన ప్రయోగాలకు నాంది పలికామని వివరించారు. స్పేస్‌లో వ్యర్థాలు పెరిగాయని, 30 మీటర్ల గ్రహ శకలం ఒకటి పడినా ఒక నగరం ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. అలాంటి ప్రమాదాలకు తావు లేకుండా మన అంతరిక్ష పరిశోధనా సంస్థ ముందస్తు నివారణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాహకుడు తోటకూర ప్రసాద్, రచయితలు నాగసూరి వేణుగోపాల్, ప్రతాప్ కౌటిల్య, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీబీ దేవేందర్

బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని విజయవంతం చేయాలి

● డీబీ దేవేందర్

మారేడుపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్‌లోని బాలంరాయిలో ఈనెల 5వ తేదీన ఘనంగా నిర్వహించనున్న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు రానున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు. ఆదివారం పికెట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో సైతం కంటోన్మెంట్ అభివృద్ధి ధ్యేయంగా అనే సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసేవిధంగా ఆయన కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయూబ్ ఖాన్, వరద రాణి, ధనలక్ష్మి, ప్రకాష్, ఇమామ్, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని చేరదీసిన పోలీసులు



కిరణ్

రెజిమెంటల్‌బజార్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఐదు సంవత్సరాల వయస్సు గల బాలుడిని మార్కెట్ పోలీసులు చేరదీసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం..శనివారం రాత్రి వెస్ట్ మెట్రో స్టేషన్ గస్తీలో ఉన్న బ్లూ కోల్ట్ పోలీసులు ఒంటరిగా ఉన్న బాలుడిని గుర్తించి వివరాలు అడగగా తన పేరు కిరణ్ అని, తండ్రి పేరు నర్సింహ అని తెలిపాడు. బాలుడికి సంబంధించి ఎవరు లేకపోవడంతో తప్పిపోయినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించి సిడబ్ల్యూసీ సమాచారం అందించి వారికి అప్పగించారు. బాలుడిని గుర్తిస్తే మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



సమావేశంలో వంజరి సంఘ నాయకులు

వంజరి కులస్థుల సమస్యలపై స్పందించిన నాయకులకే మద్దతు

బౌద్ధనగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): వంజరి కులస్థుల సమస్యలపై స్పందించిన నాయకులకే లోకసభ ఎన్నికల్లో మద్దతు ప్రకటిస్తామని వంజరి కులస్థుల నాయకులు తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ వారాసిగూడలో నిర్వహించిన కార్యవర్గసమావేశంలో పలువురు వంజరి కులస్తుల పాల్గొని మాట్లాడారు. 75సంవత్సరాలుగా పేదరికంలో ఉన్న మగ్గుతున్న వంజర్లకు ఎటువంటి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదక్కలేదన్నారు. వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో నిరుపేద జీవనం సాగిస్తున్న వంజర్లను ఆదుకోవటానికి ప్రత్యేక పథకం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వంజరి సేవాసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సాల్వేరు కృష్ణ, తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు ఎదగని హరినాథ్, సూర్యనారాయణ, గంగరాజు, నాయకులు కాలేరు సురేష్, వంజరిటుడే ఎడిటర్ కాలేరు రూపాజ్యోతి, సాయి, రత్నమల్లు పాల్గొన్నారు.



సికింద్రాబాద్, హరిహర కళాభవన్‌లో ఆదివారం జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో మోండా మార్కెట్ కార్పొరేటర్ కాంతం దీపికను సత్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ వేదకుమాతి

- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

ఘనంగా ఈస్టర్ వేడుకలు



యేసుప్రభు గీతాలు ఆలపిస్తున్న ఫాదర్ జోసఫ్

తిరుమలగిరి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): యేసు ప్రభువు శుక్రవారం మరణించి ఆదివారం మృత్యుంజయుడయి తిరిగి లేచాడని వెస్లీ గ్యారిసన్ చర్చిఫాదర్ జోసఫ్ అన్నారు. ఆదివారం ఈస్టర్ వేడుకలు లాల్‌బజార్‌లోని గ్యారిసన్ చర్చిలో ఘనంగా జరిగాయి. సమాధి నుంచి బయటకు రాగానే ప్రకాశవంతంగా వెలిగిన వెలుతురుకు సైనికులు పారిపోయారు, మీలో నేను ఉంటాను అని యేసుప్రభువు ముందుకు వచ్చారు అని తెలిపారు. సంఘ సభ్యులు క్లైమెంట్, గ్యాబ్రియల్, సుధాకర్, సునీల్‌కుమార్, సుకన్య, స్వర్ణలత, మేరీ మోజెస్, అనీల్‌లు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన ఆదం సంతోష్, మేరీ రవీంద్రనాథ్, కట్టెల శ్రీనివాస్‌యాదవ్

ముఖ్యమంత్రికి ఈస్టర్ శుభాకాంక్షలు

ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆదం సంతోష్ కుమార్ నేతృత్వంలో ఆదివారం మాజీ శాసనసభ్యురాలు మేరీ రవీంద్రనాథ్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్‌కుమార్‌లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మేరీ రవీంద్రనాథ్ ముఖ్యమంత్రికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో హస్తం పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని, దీనిలో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపి, వారిని కార్యోన్ముఖులను చేయాలని రేవంత్‌రెడ్డి తనకు సూచించినట్టు ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు.

ప్రార్థనా మందిరాల్లో ..

బౌద్ధనగర్ : సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో ఆదివారం పలు ప్రార్థనా మందిరాల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బౌద్ధనగర్ వెస్లీ చర్చి, సీతాఫల్‌మండి, చిలకలగూడ శ్రీనివాసనగర్, పార్శిగుట్ట తదితర ప్రాంతాల్లో ఉన్న చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



సొసైటీ కాలనీ ప్రతినిధులతో సమావేశమై మాట్లాడుతున్న శ్రీగణేష్, కొత్త సంజీవరెడ్డి

తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన : శ్రీగణేష్

మారేడుపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్రహిల్స్ రవి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీ అధ్యక్షులు కొత్త సంజీవరెడ్డి నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీగణేష్ పాల్గొని మాట్లాడారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిచెందాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, అలాగే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలుపొందించాలని పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు మంగమ్మ, నర్సింగరావు, కమిటీ మెంబర్స్ చంద్రమోహన్, గోపాల్ రెడ్డి, మాధవి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘు

విద్యుత్‌కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

● తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదడంరాం అన్నారు. తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర కార్యాలయాన్ని ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లో తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘుతో కలిసి కోదండరాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ఎలాంటి సవాళ్లు ఎదురైనా విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి గాంబో నాగరాజు అని, భయపడకుండా కార్మికుల పక్షాన పోరాడినందుకే ఈరోజు కార్యాలయం తిరిగి తెరుచుకుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాంబో నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగం సంతోష్‌రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మురళీ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రమేష్, వెంకటేష్, సత్యం, బాలసిద్ధులు, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, బాలకృష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

2.2 కేజీల హాష్ ఆయిల్ పట్టివేత

● ముగ్గురు నిందితుల అరెస్ట్.. ఒకరు పరార్

● మూడు సెల్‌ఫోన్‌లు, పల్సర్‌బైక్ స్వాధీనం

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ వద్ద రూ.11లక్షల విలువ చేసే 2.2 కేజీల హాష్ ఆయిల్‌ను బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు కలిసి ఆదివారం పట్టుకున్నారని బాలానగర్ జోన్ డీసీపీ, మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేశామని, ఒకరు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి వద్ద నుంచి పల్సర్‌బైక్, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులతో కలిసి డీసీపీ శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా, గోలుగుంట గ్రామానికి చెందిన గొల్లు కుమారస్వామి (21) నగరానికి వలసొచ్చి శివారులోని గండిమైసమ్మలోగల ఓ కంపెనీలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో హాష్ ఆయిల్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్న కుమారస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తునికి చెందిన గంజాయి, హాష్ ఆయిల్ సరఫరాదారుడు నాగేశ్వరరావును సంప్రదించాడు. కుమారస్వామి తన స్వగ్రామానికి చెందిన, స్నేహితుడైన అజయ్‌కుమార్(24) హాష్ ఆయిల్‌ను హైదరాబాద్‌కు డెలివరీ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. అజయ్‌కుమార్ తన స్నేహితుడైన లోకవరపు స్వామి గణేష్(26)తో కలిసి పల్సర్ బైక్‌పై తుని ప్రాంతానికి వెళ్లి నాగేశ్వర్‌రావు వద్ద హాష్ ఆయిల్ తీసుకుని శనివారం రాత్రి హైదరాబాద్‌కు బయల్దేరాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు కలిసి గండిమైసమ్మ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో వీరి వాహనంలో 2.2 కేజీల హాష్ ఆయిల్ పట్టుబడింది. పోలీసుల విచారణలో కుమారస్వామి చెప్పడంతోనే తాము ఈ ఆయిల్ తీసుకొస్తున్నామని చెప్పారు. దీంతో పోలీసులు స్వామికుమార్, అజయ్‌కుమార్, స్వామిగణేష్‌లను అరెస్ట్ చేశారు.



పట్టుబడిన హాష్ ఆయిల్ మూడు సెల్‌ఫోన్‌లు

తునికి చెందిన నాగేశ్వరరావు పరారీ ఉన్నాడని డీసీపీ తెలిపారు. అజయ్‌కుమార్ గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుడని తెలిపారు. ఈ కేసును ఛేదించిన బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులను మేడ్చల్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు అభినందించారు.



తిరుమలగిరిలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

తిరుమలగిరి విలేజ్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

తిరుమలగిరి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమలగిరి విలేజ్‌లో ఆదివారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన నెంబర్ ప్లేట్లు లేని, సరైన పత్రాలు లేని 23 టు వీలర్ వాహనాలు, ఒక ఆటో సీజ్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఏసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్డన్ సెర్చ్‌లో..నలుగురు ఇన్‌స్పెక్టర్‌లు.. 10 మంది ఎస్ఐలు 70 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



మెడల్‌తో ప్రణయ్

జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ ప్రణయ్

ఉప్పల్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2024 పోటీలలో ఉప్పల్‌కు చెందిన ప్రణమ్‌రాజ్ విజేతగా నలిచారు. నోయిడాలో రెండు రోజులుపాటు జరిగిన ఈ పోటీలలో అండర్-19 విభాగంలో 60కిలోల కేటగిరీ వేట్‌లిఫ్టింగ్‌లో 160కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 67.5కిలోలు, స్కాట్‌లో 95కిలోలు మొత్తంగా 322.5కిలోల బరువు ఎత్తి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నట్లు డబ్ల్యూపీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంటూరి రేఖ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, భరత్‌కుమార్

బీసీ బిల్లుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

● ఎంపీ ఆర్. కృష్ణయ్య

బర్కత్‌పుర, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం ఎంపీ టికెట్లు ఇవ్వకపోతే ఆ పార్టీలను ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆదివారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. 16 డిమాండ్లను ప్రధాన రాజకీయ పార్టీల ముందుంచుతున్నామన్నారు. ఏపార్టీ స్పందిస్తే ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామన్నారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 56 శాతానికి పెంచాలని, రాజ్యాంగ భద్రత కల్పించాలని, జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని, క్రీమీలేయర్‌ను రద్దు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీలకు సామాజిక భద్రత రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 2లక్షల కోట్లను కేటాయించాలని, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, జి. అనంతయ్య, పృథ్వీగౌడ్, రాందేవ్ మోదీ, నిఖిల్, వాణిరెడ్డి, ఉదయ్‌నేత, సతీష్, చంద్రశేఖర్, కమల్ తదితరులు పాల్గొన్నారు.



సనత్‌నగర్ మున్నూరు కాపు సంగం అధ్యక్షుడు. గంజి భద్రయ్య.. ప్రధానకార్యదర్శి లక్ష్మీ నారాయణ.. ఆధ్వర్యంలో పలువురు కాపుసంఘం ప్రతినిధులు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో గౌరవప్రదంగా కలిశారు.

- సనత్‌నగర్ (ఆంధ్రజ్యోతి)



సికింద్రాబాద్ జింఖానా సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ స్తంభంపై సరైన భద్రతాప్రమాణాలు పాటించకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికుడు



చార్మినార్‌లో మాతం నిర్వహిస్తున్న షియా ముస్లింలు

చార్మినార్ వద్ద షియా ముస్లింల మాతం

చార్మినార్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): హజ్రత్ అలీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం షియా ముస్లింలు చార్మినార్ వద్ద మాతం నిర్వహించారు. ఇందులో వందలాదిమంది పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా షియా ఉలెమాలు మాట్లాడుతూ, ఇస్లాం రక్షణ కోసం సాగిన పోరాటంలో హజ్రత్ అలీ సైన్యాధిపతిగా విజయం సాధించారని, ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం చార్మినార్ నుంచి కాలికబర్ వరకు హజ్రత్ అలీ పంజా ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. ఊరేగింపు గుల్జార్ హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా, దారుషిఫా గుండా సాగి కాలికబర్‌లోని ఇమామియా మసీదు వద్ద ముగుస్తుందని, అక్కడ సందేశం వినిపిస్తామని చెప్పారు. ఊరేగింపులో షియా ఉలెమాలు అలీహైదర్ పరిష ఖిబ్లా, సయ్యద్ హైదర్ జైదీ, సయ్యద్ నజబ్ అలీ షఫత్, అబ్బాస్ నవాబ్, ఇనాయత్ అలీ బాకీ, మీర్ హైదర్ అలీ, హసన్ జైది, నిసార్ హుసేన్ హైదర్ అలీ,మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పాల్గొన్నారు.

హాస్టల్ ఫీజు డబుల్

(3వ పేజీ తరువాయి)

రూ.1.60లక్షలకు పెరిగింది. మెయిన్స్‌కు గతంలో రూ.35వేల నుంచి రూ.40 వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.50వేల నుంచి రూ.60 వేలు వరకు వసూలు చేస్తున్నారు. అలాగే గ్రూప్-2 రెండు నెలల శిక్షణకు గతంలో రూ.30వేలు ఉండగా ఇప్పుడు రూ.35వేలు తీసుకుంటున్నారు. గతంలో టెట్ శిక్షణకు రూ.8వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.10వేలు తీసుకుంటున్నారు. టీఆర్‌టీ కోచింగ్ ఫీజు గతంలో రూ.12వేల నుంచి రూ.16వేల వరకు ఉండగా ప్రస్తుతం రూ.15వేల నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. గత ఫీజులన్నీ మెటీరియల్‌తో కలిపి నిర్ణయించినవి. ప్రస్తుతం కొందరు స్టడీ మెటీరియల్‌తో కలిపి వసూలు చేస్తుండగా, మరికొన్ని సెంటర్ల నిర్వాహకులు మెటీరియల్‌కు వేరుగా వసూలు చేస్తున్నారు.

హాస్టల్ ఫీజు రెట్టింపు

అదే సమయంలో హాస్టళ్లలో నెలవారీ చార్జీలను అమాంతం రెట్టింపు చేశారు. దిల్‌సుఖ్‌నగర్, చిక్కడపల్లిలోని సాధారణ హాస్టళ్లలో గతంలో వసతితో పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రివేళ భోజనానికి రూ.3,500 నుంచి రూ. 4,000 తీసుకున్నారు. ప్రస్తుతం ఆ ధర రూ.6 వేల నుంచి రూ.8వేలకు చేరింది. పైగా ఒక్కో గదిని నలుగురి నుంచి ఐదుగురికి కేటాయిస్తున్నారు. అటాచ్డ్ బాత్‌రూమ్‌లుండీ ఇద్దరు లేదా ముగ్గురు ఉండే గదులకు ఒక్కొక్కరికి రూ.10వేలు లేదా ఆపైన.. ఏసీ ఉన్న గదులకైతే రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారు.

నాసిరకం భోజనంతో ఇబ్బందులు

అశోక్‌నగర్, చిక్కడపల్లి, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్‌లోని హాస్టళ్లలో కొంతమంది నిర్వాహకులు దొడ్డుబియ్యం, నాసిరకం కూరగాయలతో భోజనం అందిస్తున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. రోజువారీగా గదులను శుభ్రం చేయించడంలేదని, నిర్వహణ అస్సలు బాగాలేదని మండిపడుతున్నారు. దీని వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఉంటే ఉండండి, లేకుంటే వెళ్లిపోండని కటువుగా చెబుతున్నారని అంటున్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలని, అప్పుడే హాస్టళ్ల పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు.

సౌకర్యాలు సరిగా లేవు - అనిల్, జగిత్యాల

నేను దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో టీఆర్‌టీ కోచింగ్ తీసుకుంటున్నాను. రెండు వారాల క్రితం ఇక్కడికి వచ్చి హాస్టల్‌లో ఉంటున్నాను. నెలవారీ హాస్టల్ ఫీజు రూ.6వేలు. ఫీజుకు తగినట్లుగా హాస్టల్‌లో సౌకర్యాలు సరిగా లేవు. గతేడాది జూన్‌లో గ్రూప్-2 కోసం వచ్చి ఇక్కడే హాస్టల్‌లో ఉన్నాను. అప్పుడు హాస్టల్ ఫీజు రూ.4వేలు ఉండేది. ఆరునెలల్లో రూ.2వేలు అదనంగా పెంచారు. కోచింగ్ తప్పనిసరి కావడంతో వసతులు సరిగా లేకున్నా నిర్వాహకులు అడిగినంత చెల్లించాల్సి వస్తున్నది.

ఫీజులను నియంత్రించాలి - శ్యామ్, పీడీఎస్‌యూ గ్రేటర్ అధ్యక్షుడు

నగరంలోని ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులు దోచుకుంటున్నారు. పోటీ పరీక్షలను అడ్డు పెట్టుకుని అభ్యర్థుల నుంచి కొంతమంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. డబ్బులు ఎక్కువ తీసుకుంటున్నా వసతులపై, భోజనం నాణ్యతపై దృష్టి పెట్టడం లేదు. జీహెచ్‌ఎంసీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలి. ఫీజులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి.

గ్రేటర్‌గా మారని సిటీ రేషన్

(3వ పేజీ తరువాయి)

కూడా ముందుకు జరగలేదు. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే శివారు రేషన్ వ్యవస్థ గ్రేటర్‌లో కలవాల్సి ఉంది. కానీ అధికారుల నిర్లిప్త ధోరణి, శివారు డీలర్ల అడ్డంకులతో గ్రేటర్ సీఆర్ఓ ప్రతిపాదనలు ఫైళ్లకే పరిమితమయ్యాయి.

ఇబ్బందులను తప్పించుకోవడానికి

సీఆర్ఓ పరిధిని గ్రేటర్ వరకు విస్తరింపజేస్తే శివార్లలోని మూడు సర్కిళ్లు కలుస్తాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని సగం దుకాణాలు, ఆహార భద్రత కార్డులు సీఆర్ఓ పరిధిలోకి వచ్చి చేరుతాయి. దీంతో ఆయా జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థకు కొంత మేరకు నష్టం వాటిల్లే ప్రమాదముంది. అందుకే ఈ విలీనానికి కొంతమంది అధికారులే ఆసక్తి చూపడం లేదని సమాచారం.

డీలర్లలో ఆందోళన

జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థ జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేస్తుంది. జిల్లా పరిధి అధికారుల పనితీరుకు అలవాటు పడిన కొందరు రేషన్‌డీలర్లు, మిల్లర్లు 'గ్రేటర్ సీఆర్ఓ' ప్రతిపాదనలపై ఆసక్తి చూపడం లేదు. వారు ప్రస్తుతమున్న జిల్లాల అధికారుల పరిధిలోనే పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారు. గ్రేటర్ సీఆర్ఓలో శివారు సర్కిళ్లు కలిస్తే సీఆర్ఓ, డీఎస్ఓల పర్యవేక్షణ నిత్యం ఉంటుందని డీలర్లు భావిస్తున్నారు. కొత్తగా సీఆర్ఓ వ్యవస్థలో చేరితే నిరంతరం ఏదో ఒక ఇబ్బంది వస్తుందని, తనిఖీలు ఉంటాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో వారు పెద్దగా ఈ అంశంపై శ్రద్ధ చూపడం లేదు.



తెలంగాణ బాలికల టీమ్

జాతీయ సాఫ్ట్‌బాల్ ఫైనల్లో తెలంగాణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికల జట్టు ఫైనల్ చేరింది. ఔరంగాబాద్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ఆదివారం ముగిసిన సెమీస్ పోరులో తెలంగాణ టీమ్ 8-2 స్కోరుతో ఆతిథ్య మహారాష్ట్ర జట్టును చిత్తు చేసింది. సోమవారం జరగనున్న ఫైనల్లో పంజాబ్‌తో తెలంగాణ అమీతుమీ తేల్చుకోనుంది.